# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి**

తొర్రూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 25: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తొర్రూరు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి సీఆర్ఆర్ నిధులు రూ.22కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి టీఎఫ్ సీడీ రూ.5కోట్ల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి చర్లపాలెంకు చెందిన హనుమాండ్ల తిరుపతిరెడ్డికి ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించేలా మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడాలని ఎమ్మెల్యేకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రాన్ని అందించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా నాయకులు గంజి దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మల్లేశంగౌడ్, ధరావత్ సోమన్న, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, దేవేందర్ రాజు, ప్రసాద్, వెంకన్న, తండా రవి, సాయిమల్లు పాల్గొన్నారు. కాగా, తొర్రూరు మండలం వెలికట్ట గ్రామం మన్నెం పద్మయ, సైదమ్మ పెంకుటిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోగా ఇంట్లో సామగ్రి, సర్టిఫికెట్ల కాలిబూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి బాధితులను పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు.

# పేదల అభ్యున్నతికి సర్కారు కృషి

**ఎమ్మెల్యే మురళీనాయక్**

కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25: పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఘణపురపు అంజయ్య, పోతురాజు, మిట్టకంటి రాంరెడ్డి, ఎండీ ఖలీల్, లక్ష్మీనారాయణ, వెంకటేనాయక్, రమేశ్, నిమ్మల శ్రీను పాల్గొన్నారు. కాగా ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. వెన్నం లక్ష్మారెడ్డి, వినయ్, అంజ య్య, వెంకన్న పాల్గొన్నారు. కాగా ఇనుగుర్తి మండలంలో ఇటీవల మృతిచెందిన కాడబోయిన కుమార్, నాళ్ల సాత్విక, గుజ్జునూరి ఎల్లయ్య, పెంతల రాంరెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, రాజేందర్‌రెడ్డి, కట్టయ్య ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగును పెంచాలి

ఆయిల్ పామ్ పంటలను పరిశీలిస్తున్న మరియన్న

నెల్లికుదురు/నర్సింహులపేట, అక్టోబర్ 25: ఆయిల్ పామ్ సాగును పెంచాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం, కాచికల్, మేచరాజుపల్లి, నర్సింహులపేట మండల కేంద్రంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీరైతు పొలం గట్లపై, పొలం చుట్టూ పెరట్లో, పండ్ల తోటలో అంతర్ పంటగా ఆయిల్ పామ్ సాగుచేసి అధిక లాభాలు పొందాలని తెలిపారు. డాబాలపై, ఇంటి ముంగిట్లో, రోజువారీ అవసరాల కోసం కూరగాయలను సాగు చేసుకోవాలని తెలిపారు. రైతులు కిషన్‌రావు, పీ.దేవేందర్‌రావు, మనోహర్, పీ.సత్యనారాయణ, ఎల్లగౌడ్, అశోక్, రవీందర్‌రెడ్డి, ఉద్యాన అధికారి ఏజె శాంతి ప్రియదర్శిని, ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు, మమత, వెంకట్, అనిల్, అశోక్, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

## 'వేలం లేకుండానే వాహనాలు అమ్ముకున్నరు'

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25 : వాహనాలను వేలం వేయకుండానే అధికారులు అమ్ముకున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు గురువారం వేలం నిర్వహిస్తామన్నారని తెలిపారు. నాలుగు నెలల క్రితం స్కూటీపై గుడుంబా ప్యాకెట్లు తరలిస్తూ సీరోలు మండలం కొత్తూరుకు చెందిన కల్యాణి పట్టుబడగా, ఆ బండి పొందేందుకు ఆమె డీడీ తీసిందని పేర్కొన్నారు. కానీ వేలంలో ఆ బండి లేదని, కొత్తదని వేరే వ్యక్తులకు అమ్మినట్లు తెలిసిందన్నారు. ఎక్సైజ్ అధికారులు చాలా బండ్లు అమ్ముకున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు పూర్తి దర్యాప్తు చేస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు. మంగీలాల్, సోమ్లా, సుమన్, తరుణ్, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

- మంత్రి సీతక్క
- కొత్తగూడ ఏజెన్సీలో విస్తృత పర్యటన

పొగళ్లపల్లి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

కొత్తగూడ, అక్టోబర్ 25: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంత్రి సీతక్క శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని గుండం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శిథిలావస్థలో ఆలయ మరమ్మతులు చేయాలని గ్రామస్తులు విన్నవించగా, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీతక్కను మహిళలు ఘనంగా సన్మానించారు. మండలంలోని మోకాళ్లపల్లి సీసీ రోడ్డు శంకుస్థాపన చేపట్టారు. అక్కడి నుంచి పొగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మారీటన్ సౌజన్యంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. పొగుళ్లపల్లిలోని 15మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. నాణ్యమైన, ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తారని తెలిపారు. ఏకలవ్య పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉండడంతో గ్రామం నుంచి పైప్‌లైన్ వేయించి పాఠశాలకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దుర్గారం నుంచి ఎదుళ్లపల్లి వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.1.97కోట్లతో రోడ్డు నిధులు మంజూరుచేసినట్లు తెలిపారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గుంజేడు రోడ్డుకు వెలిసిన సీతారాముల చెట్ల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గుడి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సిబ్బంది సామగ్రిని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

## పోలీసులు నాణ్యమైన సేవలు అందించాలి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- కురవి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

కురవి, అక్టోబర్ 25: ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఎస్పీ తనిఖీ చేశారు. తొలుత పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిసరాలు పచ్చగా ఆహ్లాదకరంగా ఉండడంతో ఎస్సై గంధ్రాతి సతీష్‌ను అభినందించారు. పోలీస్ స్టేషన్‌లో డయల్ 100 కాల్ రాగానే సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిష్కరించేలా చూడాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. వారు నిర్వర్తిస్తున్న విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్‌ను ఎవరి పరిధిలో వారు అమలయ్యేలా చూసుకోవాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ దరఖాస్తుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సై గంధ్రాతి సతీష్, ఏఎస్సైలు సదయ్య, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

పెద్దవంగర, అక్టోబర్ 25: విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఆ శాఖ తొర్రూరు డీఈఈ మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి శివారులోని బొత్తలతండా వ్యవసాయక్షేత్రాల్లో విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతులతో మాట్లాడారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఏఈ రమేశ్‌బాబు, విద్యుత్‌శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జీపీ ఎంప్లాయిస్ మహిళా కన్వీనర్‌గా భవానీ

నెల్లికుదురు, అక్టోబర్ 25: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహిళా కమిటీ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన హెచ్ భవానీ, కో కన్వీనర్‌గా ఏర్పుల విజయ, సహాయ కార్యదర్శిగా చెడుపాక ఉపేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య తెలిపారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. మహిళా గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ పత్రికలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## డిజిటల్ పత్రికలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

తొర్రూరు, అక్టోబర్ 25: మాజీ మంత్రి దయాకర్‌రావుపై అసత్య ఆరోపణలు చేస్తూ వార్తలు రాసిన రెండు డిజిటల్ పత్రికలపై బీఆర్ఎస్ నేతలు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూదాన్ భూముల విషయంలో అక్రమాలు జరిగాయని, అందులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రమేయం ఉందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనుమానిస్తున్నారని రాసిందని తెలిపారు. తమ నాయకుడిని, పార్టీని అప్రతిష్ట పాలు చేసేందుకు అసత్య రాతలు రాస్తున్న డిజిటల్ పత్రికల యాజమాన్యాలు, ఎడిటర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు సోషల్ మీడియా అధ్యక్షుడు యర్రం రాజు, బీఆర్ఎస్ నేతలతో కలిసి తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఉపేందర్‌కు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ జిల్లా ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, సీనియర్ నాయకులు కర్నె నాగరాజు, కాలునాయక్, పులి వెంకన్న, పినాకపాణి, మహంకాళి భూపతి, గుగులోత్ శంకర్, గుగులోత్ రమేశ్‌నాయక్, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి సోమయ్య, మయూరి వెంకన్న, రాయిశెట్టి వెంకన్న, రమేశ్‌నాయక్, జాటోత్ సురేశ్‌నాయక్, అబ్బాస్, నలమాస సంపత్ పాల్గొన్నారు.

## త్రోబాల్ క్రీడాకారాణికి ఆర్థికసాయం

భాగ్యకు చెక్ అందిస్తున్న 'బెస్ట్ ఫ్రెండ్స్' ప్రతినిధులు

గూడూరు, అక్టోబర్ 25: మండల కేంద్రానికి చెందిన త్రోబాల్ క్రీడాకారిణి దయ్యాల భాగ్యకు శుక్రవారం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.32వేల ఆర్థికసాయం స్థానికంగా అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ మాట్లాడుతూ కాంబోడియాలో జరిగే త్రోబాల్ గేమ్‌కు ఎంపికైన భాగ్య ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున తనకు ఆర్థికసాయం అందించాలని కోరగా తమ సంస్థ ఆధ్వర్యంలో రూ.32వేలు సేకరించి చెక్ రూపంలో అందించినట్లు చెప్పారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్స్ పోయినది**

నేను అనగా వంచ రామ్ మోహన్ రెడ్డి S/o ఆదిరెడ్డి R/o. 23-6-85.సిగ్నేచర్ హోమ్స్, హంటర్ రోడ్,హనుమకొండ మనవి చేయునది,నేను దిని **17-10-2024** రోజున అదాలత్ ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా నాయొక్క భూమి డాక్యుమెంట్లు నెం. **3873/2011,3874/3011** గలిపోయినవి,కావున ఇట్టి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పైన తెలిపిన నా అడ్రస్ లోగాని,కింద తెలిపిన ఫోను నంబరులో గాని సంప్రదించి అందచేయగలరు.
9866552186

**CHANGE OF NAME**

★I, VINOD KUMAR REDDY ALLAM (OLD NAME), R/o H.No.1-1-218/A/1, prashanthNagar,Waddepally, Hanamkonda Mdl,. Hanumakonda Dist.506004, Hereby I declare that,I have changed My Name to ALLAM VINOD REDDY (NEW NAME).
NTW-425

**WANTED**

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## రూ.7,69,360కు టోకరా

**పెట్టుబడి పెట్టి మోసపోయిన పడమటిగూడెం గ్రామస్తుడు**

నర్సింహులపేట, అక్టోబర్ 25: టెలిగ్రాంలో వచ్చిన లింక్‌ను ఓపెన్ చేసి పెట్టుబడి పెట్టడంతో భారీగా కోల్పోయిన ఘటన మండలంలోని పడమటిగూడెంలో జరిగింది. ఎస్సై సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వేణు హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడికి తక్కువ పెట్టుబడితో ఎక్కువ నగదు వస్తుందని టెలిగ్రాం యాప్‌లో లింక్ వచ్చింది. ఈ క్రమంలో పెట్టుబడి పెట్టి రూ.7,69,360 మోసపోయాడు. దీంతో 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. సైబర్ పోలీసులు రూ.1,0,5003 హోల్డ్‌లో పెట్టారు. కేసును ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయడంతో కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## గేదెలను ఢీ కొట్టిన రైలు.. స్టేషన్‌లో నిలిచిన రైళ్లు

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం, అక్టోబర్ 25 : విజయవాడ టు హైదరామాద్‌కు వెళ్లే ఈస్ట్ కోస్ట్ రైలు శుక్రవారం మానుకోట స్టేషన్ శివారులో ఢీకొట్టడంతో మూడు గేదెలు మృతిచెందాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే ట్రైన్ నిలిపేశాడు. చక్రాలకు పట్టుకున్న వాటిని రైల్వే సిబ్బందితో బయటకు తీయించారు. దీంతో మానుకోట స్టేషన్‌లో కోర్బా ఎక్స్‌ప్రెస్‌తోపాటు మరికొన్ని రైళ్లు నిలిచాయి. కొద్ది సేపు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. 40 నిమిషాల తర్వాత లైన్‌క్లియర్ కావటంతో యథావిధిగా రైళ్లు నడిచాయి. కాగా, కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి, కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య గూడ్స్ రైలు నిలిచింది. విజయవాడ నుంచి కాజీపేట వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఓవర్ లోడ్ కారణంగా 428 కిలోమీటర్ రాయి వద్ద నిలిచింది. సుమారు గంట పాటు రైలు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. కాజీపేట నుంచి మరో ఇంజిన్ వచ్చి గూడ్స్ రైలును తీసుకెళ్లింది.

## మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25 : పట్టణంలోని వార్డు కౌన్సిలర్ నీరజ, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గద్దె రవి అన్న వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముత్యం వెంకన్న ఉన్నారు.

## బీజేపీ మతోన్మాదంపై పోరాడాలి

మహాసభలో మాట్లాడుతున్న నాగయ్య

గార్ల, అక్టోబర్ 25: బీజేపీ ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాలపై పోరాడాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు పీ సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘ భవనంలో జరిగిన మండల 9వ మహాసభలో సీతారాం ఏచూరినగర్ సూర్నపు సావిత్రమ్మ ప్రాంగణంలో రాజారావు, సత్యవతి, గోవింద్ అధ్యక్షతన మహాసభలో వారు మాట్లాడారు. పార్టీ జెండాను సీనియర్ నాయకుడు అంబటి వీరస్వామి ఎగురవేశారు. పట్టణంలో ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. శేట్టి వెంకన్న, ఆకుల రాజు, అలవాల వీరన్న, కవిత హరినాయక్ పాల్గొన్నారు.


దీక్షలను విరమింపజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## హామీలు అమలు చేయకుంటే నిలదీస్తాం

గూడూరు, అక్టోబర్ 25: కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయకుంటే నిలదీస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన 48గంటల నిరాహార దీక్షను నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.ఎండీ రహీం, బోడ ఎల్లయ్య, భూక్య సురేష్, అహ్మద్, బానోత్ రవికుమార్, నూకల అశోక్, చీదురు అనిల్, మైదం రాజు, నాగబాబు, దోమ వెంకన్న కూర్చోగా బీఆర్ఎస్ నాయకులు నిమ్మరసం అందించి విరమింపజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, నూకల సురేందర్, చీదురు వెంకన్న, ఏదునూరి వెంకన్న, వల్లెపు శ్రీనివాస్, కతార్‌సింగ్, ఎడ్ల రమేశ్, బెజ్జం రమేష్, రాములు, కుమార్, రెడ్యా పాల్గొన్నారు.

## చెరువులకు మరమ్మతులు

దంతాలపల్లి, అక్టోబర్ 25: భారీ వర్షాలకు మండలంలోని గున్నెపల్లి, రేపోణి, దాట్ల, ఆగపేటలో ధ్వంసమైన చెరువు కట్టలకు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నట్లు ఐబీ శాఖ డీఈ వినయ్ శుక్రవారం తెలిపారు. నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

- ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్
- కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డోర్నకల్: ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

డోర్నకల్/ మరిపెడ/ కురవి/ చిన్నగూడూరు, అక్టోబర్ 25: పేదలకు సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. డోర్నకల్ ఎంపీడీవో కార్యాలయంలో 19 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. డోర్నకల్ జైన్ భవనంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, డీటీ వీరన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమీర్ చంద్‌జైన్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, రెడ్డిబోయిన శంకర్, అంగోత్ వెంకన్న, మామిడి నాగ రాజు, దోమల లక్ష్మణ్ పాల్గొన్నారు. కాగా, మధ్యాహ్నం 2.30 గంటలకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతులుమీదుగా పంపిణీ చేస్తారని రెవెన్యూ అధికారులు లబ్దిదారులకు సమాచారం ఇవ్వగా చేరుకున్నారు. ఎమ్మెల్యే రాక తీవ్ర ఆలస్యమైంది. మధ్యాహ్నం నుంచి రాత్రి 6.50 గంటల వరకు ఎదురుచూశారు. ఎంత సేపటికి రాక పోవడంతో నిరుత్సాహ పడ్డారు.

మరిపెడ మండలం మాకులతండాలో విద్యార్థులకు శుక్రవారం నోట్‌బుక్స్, ప్లేట్లు, గ్లాసులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. మున్సిపల్ కేంద్రంలోని 5, 7 వార్డుల్లో పలు అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మరిపెడ మున్సిపల్ కేంద్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రఘువీరరెడ్డి, యుగేందర్‌రెడ్డి వులు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదలకు దక్కాలని, అవినీతి చేసినట్లు తెలిస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. జనవరిలో స్థానిక ఎన్నికలు రానున్నాయని, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలవాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీకి నష్టం చేస్తే రెడ్యా నాయక్ కోసం పనిచేసినట్లేనని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, రాజేందర్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, కొర్ని రవీందర్‌రెడ్డి, మలిశెట్టి వేణు, బండి శ్రీనివాస్, రఘు వీరారెడ్డి, ఎర్ర నాగేశ్వరరావు, బండి లక్ష్మిరెడ్డి, రజనీకాంత్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

కురవి రైతు వేదికలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడిన వారికి పదవులు వస్తాయని పేర్కొన్నారు. కురవి మండలంలో 39, సీరోలు మండలంలో 13 మంది మహిళలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, శారద పాల్గొన్నారు.

చిన్నగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, మరికొందరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంతకుముందు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావుల రాంరెడ్డి గృహంలో ముఖ్యకార్యకర్తల సమావేషం నిర్వహించారు. జయ్యారం నుంచి వయా చిన్నగూడూరు మీదుగా జిల్లా కేంద్రానికి నడిచే ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇ